ఎకరాకు రూ.25 వేల పంట నష్టపరిహారం ఇవ్వాలి

హాలియాలో రైతుదీక్షలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్
- హాలియాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

హాలియా, ఏప్రిల్ 6 : ఈ యాసంగిలో పంట ఎండిపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఎమ్మెల్సీ ఎంసీకోటిరెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు శనివారం హాలియాలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందన్నారు. రాష్ట్రంలోని రైతాంగాన్ని, నిరుద్యోగులను, మహిళలను, యువతను కాంగ్రెస్ పార్టీ మభ్యపెట్టిందన్నారు. కానీ, అధికారంలోనికి వచ్చాక ఏ ఒక్క హామీని అమలుచేయడం లేదని విమర్శించారు. రైతులకు 2 లక్షల రుణ మాఫీతోపాటు ఎకరాకు 15 వేల చొప్పున ఇస్తామన్న రైతుబరోసా, క్వింటాకు 500 బోనస్, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తామని ఇప్పటికీ ఇవ్వడం లేదన్నారు. నిరుద్యోగ భృతి అట్టకెక్కిందన్నారు. కల్యాణలక్ష్మి కింద రూ.1,00,116తో పాటు తులం బంగారం ఇస్తామని ఇవ్వడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను ధగా చేసిందని విమర్శించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పెద్ద దద్దమ్మగా పేర్కొన్నారు. ఆయనది ఉమ్మడి నల్లగొండ జిల్లా అయినప్పటికీ జిల్లాలో సాగునీరు లేక లక్షలాది ఎకరాల పంట పొలాలు ఎండిపోతున్నప్పటికీ ఆయనలో మాత్రం చలనం లేదన్నారు. తాగునీటి పేరుతో ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్‌కు నీళ్లు తీసుకెళ్తున్నారని, పక్కనే ఉన్న నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని చెరువులను మాత్రం నింపడం లేదని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 420 హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించార ఉ. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, పెద్దవూర ఎంపీపీ సలహాదారు చెన్ను సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, రవినాయక్, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, మాజీ ఎంపీపీలు అనుముల ఏడుకొండల్, అల్లి పెద్దిరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కామర్ల జానయ్య, నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, రాజారాంసింగ్, సతీశ్‌రెడ్డి, లింగయ్య, వెంకన్న, లక్ష్మణ్‌యాదవ్, రవినాయక్, ఆంజనేయులు, రాంబాబు, సైదాచారి, వెంకటయ్య పాల్గొన్నారు.

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

- కాంగ్రెస్ పాలనలో ఇప్పటికే 200 మంది రైతుల ఆత్మహత్యలు
- రైతు సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం చేస్తాం
- బీఆర్ఎస్ ధర్నాలో జడ్పీ చైర్మన్ బండ, మాజీ ఎమ్మెల్యే కంచర్ల

దీక్షలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, చిత్రంలో మాజీ ఎమెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

నల్లగొండ, ఏప్రిల్ 6 : ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ రైతులకు ప్రకటించిన క్వింటా ధాన్యానికి రూ.500 బోనస్‌తోపాటు రూ.2 లక్షల రుణమాఫీ వర్తింపచేసి కౌలు రైతులకు ఇస్తామన్న రూ.15వేలు ఇవ్వాలని నల్లగొండ జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధిష్టానం పిలుపు మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో రైతు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బండ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. మూడు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను పక్కకు పెట్టి మొద్దు నిద్ర పోతున్న ఈ ప్రభుత్వాన్ని నిద్రలేపేందుకు రైతుదీక్ష చేపట్టామన్నారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయినప్పటికీ కనీసం వారి కుటుంబాలను ఏ మంత్రి పరామర్శించకపోవటం దారుణమన్నారు. కరెంటు, నీళ్లు లేక పంట పొలాలు ఎండితే కనీసం ఎండిన పొలాలను చూసేందుకు మంత్రులకు తీరిక లేదన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే చనిపోయిన రైతుల కుటుంబాలకు రూ.20 లక్షల పరిహారం చెల్లించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రైతు పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వటానికి చట్టబద్ధత కల్పిస్తామన్న బీజేపీ కూడా మాట తప్పిందని, కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని విమర్శించారు. కాంగ్రెస్‌కు అధికారంలోకి వచ్చాక కళ్లు నెత్తికెక్కాయన్న కంచర్ల.. రైతుబంధు పడలేదంటే చెప్పుతో కొట్టమన్న కోమటిరెడ్డికి రైతులే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. కేసీఆర్ హయాంలో పంటలు పండడం తప్ప.. ఎండలేదన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్తారాన్నారు. కార్యక్రమంలో కనగల్ ఎంపీపీ కరీంపాషా, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, తిప్పర్తి మాజీ జడ్పీటీసీ తండు సైదులుగౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, కొండూరి సత్యనారాయణ, బకరం వెంకన్న, కాంచనపల్లి రవీందర్‌రావు, ప్రముఖ కవి గాయకుడు చింతల యాదగిరి, కౌన్సిలర్లు యామా కవితా దయాకర్, మారగోని గణేశ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు భువనగిరి దేవేందర్, కార్యదర్శి సందినేని జనార్దన్‌రావు, కనగల్, నల్లగొండ, తిప్పర్తి మండలాధ్యక్షులు అయితగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి, పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ ఆలకుంట నాగరత్నంరాజు, తిప్పర్తి వైస్ ఎంపీపీ ఏనుగు వెంకట్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్లు తవిటి కృష్ణ, కందుల లక్ష్మయ్య, సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, దొంతం ఇంద్రసేనారెడ్డి, వనపర్తి జ్యోతి, కొప్పు విమలమ్మ, మర్రి రేణుక, కంచర్ల విజయ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం ఆగదు

- రైతు దీక్షలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండలో రైతు దీక్షలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ), ఏప్రిల్ 6 : రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం ఆగదని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు శనివారం దేవరకొండ ఆర్టీసీ బస్టాండు వద్ద చేపట్టిన రైతు దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నిలబెట్టుకోలేకపోయిందని విమర్శించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి ఎకరానికి రూ.25వేల పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. రూ.2లక్షల రుణమాఫీ ఊసే లేకుండాపోయిందని, ఎకరానికి రూ.15 ఇస్తామన్న రైతుబరోసా, ధాన్యానికి బోనస్ ఏమయ్యాయని ప్రశ్నించారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా విస్మరిస్తుందన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో పంటలు పండడం తప్ప.. ఎండిన సందర్భాలు లేవని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతావత్ బీల్యానాయక్, నాయకుడు గాజుల ఆంజనేయులు, మండలాధ్యక్షుడు టీవీఎస్ రెడ్డి, కంకణాల వెంకట్ రెడ్డి, సురేశ్‌గౌడ్, వల్లపురెడ్డి, వెంకటేశ్వర్ రావు, రమేశ్‌నాయక్, రాఘవాచారి, శ్రీనివాస్‌గౌడ్, లోక్యానాయక్, జానీ బాబా, రాజు, బొడ్డుపల్లి కృష్ణ, ఇలియాస్ పటేల్, బాబా, నెహ్రూనాయక్, బాలూ నాయక్, బషీర్, శంకర్‌నాయక్, మున్నయ్యాయాదవ్, బాలవర్ధి రాజు, మోహన్, మహేశ్ పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను నెరవేర్చే వరకూ వెంట పడతాం

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



చండూరు : రైతు దీక్షలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పక్కన గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్

చండూరు, ఏప్రిల్ 6 : భూగర్భజలాలు అడుగంటి రైతులు కరువు కోరల్లో చిక్కుకున్నారని, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎండిన పంట పొలాలను పరిశీలిస్తుంటే, ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు క్రికెట్ మ్యాచ్ వీక్షిస్తూ ఎంజాయ్ చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. శనివారం చండూరులో చేపట్టిన రైతు దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చి ఒకటి, రెండు పథకాలు అమలు చేస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తుందని మండిపడ్డారు. పంటలు ఎండిన రైతులకు ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ధాన్యానికి రూ.500బోనస్‌తోపాటు రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేసేవరకు వెంట పడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకూ ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు. రైతులు ధైర్యంగా ఉండాలని, కేసీఆర్ అన్నివిధాల అండగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళావెంకన్న, రైతుసేవా సహకార సంఘం చైర్‌పర్సన్ కోడి సుష్మావెంకన్న, సీనియర్ నాయకులు మునగాల నారాయణరావు, వైస్ ఎంపీపీ అవ్వారీ గీతాశ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు భూతరాజు దశరథ, యూత్ అధ్యక్షుడు ఉజ్జిని అనిల్‌రావు, మండల ఉపాధ్యక్షుడు కురుపాటి సుదర్శన్, కౌన్సిలర్ మంచుకొండ కీర్తిసంజయ్, మాజీ మండలాధ్యక్షుడు పెద్దగొని వెంకన్నగౌడ్, తేలుకుంట్ల జానయ్య, పల్లె వెంకటయ్య, ఇరిగి రామన్న, కట్ట అంజయ్య, పల్లె నాగార్జున, స్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ : ఆర్డీఓ శ్రీనివాస్‌రావుకు వినతిప్రతం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఆగ్రోస్ మాజీ చైర్మన్ విజయసింహారెడ్డి

మిర్యాలగూడ, ఏప్రిల్ 6 : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నేడు హామీలను నెరవేర్చకుండా రైతులను, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తమ పార్టీ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9న ఆరు గ్యారెంటీల పథకాలు అమలు చేస్తామని హామి ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అయ్యాక హామీలను విస్మరించారని విమర్శించారు. యాసంగి పంట కాలం ముగిసినా వరి ధాన్యానికి రూ.500 బోనస్ విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మాయమాటలు చెప్పి రుణమాఫీ ఊసే లేకుండా పోయిందన్నారు. గత ప్రభుత్వం రైతులకు రైతుబంధు వారం రోజుల్లోనే వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 110 రోజులు దాటినా ఐదెకరాల్లోపు కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. గోదావరి నుంచి ఇప్పటికీ రోజుకు 2 టీఎంసీల నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నప్పటికీ బీఆర్ఎస్ మీద అపవాదు మోపాలని నీరు ఎత్తిపోయకుండా నిర్లక్ష్యం చేశారని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జిల్లాల పర్యటనకు వెళ్తున్నట్లు ప్రకటించడంతో కాళేశ్వరం, ఎస్ఆర్ఎస్‌పీ ద్వారా నీటిని విడుదల చేశారని తెలిపారు. నాగార్జునసాగర్ డ్యాంలో నీటి నిల్వలు లేవంటూనే ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్‌కు బందోబస్తు నడుమ నీటిని తీసుకెళ్తున్నారని అన్నారు. జిల్లా మంత్రుల చేతకాని తనం వల్లే ఖమ్మం జిల్లాకు నీటిని తీసుకెళ్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ధర్నాకు హాజరై సంఘీభావం తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సేవకుడిగా ముందుంటానని, తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. అనంతరం ఆర్డీఓ శ్రీనివాస్‌రావుకు ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, వేములపల్లి, మాడ్గులపల్లి, మిర్యాలగూడ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదులుయాదవ్, నాయకులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, అన్నభీమోజు నాగార్జునాచారి, హతీరాంనాయక్, బాలాజీ నాయక్, రాములుగౌడ్, ఏడుకొండల్, షోయబ్, భిక్షం, వీరకోటిరెడ్డి, మల్లేశ్‌గౌడ్, నర్సింహారెడ్డి, గోపాలకృష్ణ, గిరి, నాగభూషణం, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు

- సివిల్ సప్లయ్ డిప్యూటీ కమిషనర్ పద్మజ

నకిరేకల్, ఏప్రిల్ 6 : పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సివిల్ సప్లయ్ డిప్యూటీ కమిషనర్ పద్మజ అధికారులను హెచ్చరించారు. నకిరేకల్ పట్టణంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చీమలగడ్డ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని సెంటర్ ఇన్‌చార్జీలకు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకు 15,000 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు ఆమెకు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డీటీసీఎస్ జ్యోతి, ఏఈఓ వల్లెపు నాగరాజు, సెంటర్ ఇన్‌చార్జి శీలం నాగరాజు పాల్గొన్నారు.

కొరటికల్‌వాసికి ఓయూ డాక్టరేట్

మునుగోడు, ఏప్రిల్ 6 : మండంలోని కొరటికల్‌కు చెందిన శిర్గమల్ల కిశోర్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. విశ్రాంత చరిత్ర ఆచార్యులు కె.రామకృష్ణ పర్యవేక్షణలో 'తెలంగాణ సాయుధ పోరాటంలో దళితుల పాత్ర(1946-1951)' అనే అంశంపై పరిశోధన సిద్ధాంత గ్రంథం సమర్పించగా పీహెచ్‌డీ ప్రదానం చేసినట్లు తెలిపారు. కిశోర్ డాక్టరేట్ సాధించడంపై యూనివర్సిటీ ప్రొఫెసర్లు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, బంధువులు అభినందనలు తెలిపారు.

గంజాయి అక్రమ రవాణా చేస్తే చర్యలు : ఎస్పీ

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 6 : గంజాయి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ చందనా దీప్తి హెచ్చరించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా 26 కేసుల్లో 1,379 కేజీల గంజాయిని సీజ్ చేసి కోర్టు ఉత్తర్వుల ప్రకారం జనావాసాలకు దూరంగా ఉన్న నార్కట్‌పల్లి మండలం గుమ్ములబావి పోలీస్ ఫైరింగ్ రేంజ్ నందు డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎస్పీ నిర్వీర్యం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అడిషనల్ ఎస్పీ రాములునాయక్, ఎస్‌బీడీఎస్‌పీ రమేశ్, నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, డీసీఆర్‌బీడీఎస్పీ సైదా, సీఐ రాఘవరావు, భీమన్న, ఆర్ ఐలు సూరప్పనాయుడు, సంతోష్, ఎస్ఐ అంతిరెడ్డి పాల్గొన్నారు.

పురుగుల మందు కలిపిన నీళ్లు తాగి 11ఆవులు మృతి

నేరేడుగొమ్ము(చందంపేట), ఏప్రిల్ 6 : తోటకు పిచికారీ చేసేందుకు కలిపిపెట్టిన క్రిమిసంహారక మందు సేవించి పదకొండు ఆవులు మృత్యువాతపడ్డాయి. ఈ ఘటన నేరేడుగొమ్ము మండలం బచ్చాపురంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కేతావత్ వెంకట్రాం, కిషన్, మోతీలాల్‌లకు చెందిన పదకొండు ఆవులు మేత మేసుకుంటూ వెళ్లి సమీపంలోని ఓ తోటలో పిచికారీ చేసేందుకు డ్రమ్ములో కలిపిపెట్టిన క్రిమిసంహారక మందు తాగి మృత్యువాతపడ్డాయి. రూ.3.50 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు బాధితులు పేర్కొన్నారు. మరో ఐదు ఆవులు అస్వస్థతకు గురయ్యాయి.

నమ్మి ఓటేసిన రైతులను నట్టేట ముంచిండ్రు

నకిరేకల్ : రైతుదీక్షలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, పక్కన జడ్పీటీసీలు ధనలక్ష్మి, బలరాం, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

- రైతు కంట కన్నీరు పెట్టించిన ప్రభుత్వాలకు మనుగడ లేదు
- నకిరేకల్ రైతుదీక్షలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, ఏప్రిల్ 6 : నమ్మి ఓటేసిన రైతులను నట్టేట ముంచారని, రైతు కంట కన్నీరు పెట్టించిన ప్రభుత్వాలకు మనుగడ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికల్లో రైతు ఆగ్రహానికి గురికాక తప్పదని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు నకిరేకల్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెసుఽవ మ్యానిఫెస్టోలో రైతులకు రూ.2 లక్షల వరకూ రుణమాఫీ చేస్తామని, రూ.15 వేలు రైతుబరోసా ఇస్తామని, క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని, రైతు కూలీలకు రూ.12 వేలు, కౌలు రైతులకు రూ.15 వేలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్కటీ అమలు చేయకపోవడం హాస్యాస్పదమన్నారు. వంద రోజుల్లోనే 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, వారి కుటుంబాలను ఏ మంత్రి పరామర్శించకపోవడం దారుణమన్నారు. పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.25 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. దీక్షలో జడ్పీటీసీలు మాద ధనలక్ష్మీ నగేశ్‌గౌడ్, తరాల బలరాం, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ప్రగడపు నవీన్ రావు, మారం వెంకట్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు సైదిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి, కట్టంగూర్ పీఏసీఎస్ చైర్మన్ నూకసైదులు, బీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిల్వేరు ప్రభాకర్, నాయకులు సదానందం, దైద పరమేశ్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రంజాన్‌ను సంతోషంగా జరుపుకోవాలి : ఎమ్మెల్యే

ముస్లింలకు రంజాన్ గిఫ్ట్ ప్యాక్ అందజేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), ఏప్రిల్ 6 : రంజాన్ పండుగను ముస్లింలు సంతోషంగా జరుపుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని డిండి చౌరస్తాలోని మక్కా మసీద్ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిరుపేద ముస్లిం కుటుంబాలకు సమకూర్చిన నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈద్గా అభివృద్ధి కోసం రూ.2కోట్లు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో సిరాజ్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ రాహత్‌అలీ, కొర్ర రాంసింగ్‌నాయక్, కిన్నెర హరికృష్ణ, బాబురాం, జాఫర్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

లాభాల బాటలో డీసీసీబీ : చైర్మన్ గొంగిడి

మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నల్లగొండ, ఏప్రిల్ 6 : నూతన పాలక వర్గం ఎన్నికైన ఈ నాలుగేండ్లలో సహకార బ్యాంకు అత్యధిక లాభాలు సాధించినట్లు డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన స్థానిక డీసీసీబీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డీసీసీబీ ఏర్పడిన 103 ఏండ్లలో రూ.900 కోట్ల టర్నోవర్ సాధిస్తే, మా పాలకవర్గం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేండ్లలో రూ.1,400 కోట్లు పెంచి మొత్తం రూ.2,300 కోట్లకు తీసుకొచ్చినట్లు చెప్పారు. గత నాలుగేండ్ల కింద రూ.370 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.674 కోట్లుగా ఉన్నట్లు తెలిపారు. అలాగే 2020లో 11శాతం ఉన్న ఎన్‌పీఏ(నిరర్థక ఆస్తులు) ప్రస్తుతం 1.83 శాతానికి చేరి బ్యాంకు మంచి లాభాల్లో నడుస్తున్నట్లు చెప్పారు. ఇక లాభాల విషయంలో ప్రస్తుతం రూ.30.16 కోట్ల గ్రాస్ ప్రాఫిట్ ఉండగా, రూ.22.42 కోట్ల నెట్ ప్రాఫిట్ ఈ ఆర్థిక సంవత్సరంతో సాధించినట్లు తెలిపారు. పాలకవర్గానికి బ్యాంకు సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరించటం వల్లే నష్టాల్లో ఉన్న డీసీసీబీ లాభాల్లోకి వచ్చిందన్నారు. బంగారు రుణాల విషయంలోనూ జీరో శాతం ఎన్‌పీఏ సాధించామన్నారు. ప్రధానంగా ఈ బ్యాంకు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి పంట రుణాలతోపాటు దీర్ఘకాలిక, స్వల్పకాలిక, కమర్షియల్ రుణాలు ఇస్తుండడంతో అనతికాలంలోనే మంచి లాభాలు సాధించినట్లు చెప్పారు. సమావేశంలో వైస్ చైర్మన్ దయాకర్‌రెడ్డి, సీఈఓ శంకర్‌రావు, డైరెక్టర్లు పాశం సంపత్‌రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, అరుణ, సుష్మ, అంజయ్య, సైదులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, పక్కన ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్‌న